కొలరాడోలో జరిగిన ఉగాది వేడుకలలో తెలుగు గజల్ బాద్‌షా గజల్ శ్రీనివాస్‌గారి గజల్స్ కొలరాడో తెలుగువారి హృదయాలని స్పందింపజేసి అందరినీ అలరించాయి. అలాగే గజల్ శ్రీనివాస్ కూతురు చిరంజీవి సంస్కృతి తండ్రికి తగ్గ తనయగా తన గానామృతంతో తెలుగువారి మదిని పులకింపజేసింది. వివిధ కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ వేడుకలలో ముఖ్యంగా గజల్ శ్రీనివాస్ ఆలపించిన గజల్స్ అందరినీ విపరీతంగా ఆకట్టుకున్నాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా ఆయన గజల్స్‌ని అందరూ ఆస్వాదించారు. తమ పిల్లల కోసం తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించి వారికి ప్రేమని పంచుతూ సరదాగా గడపాలని సూచిస్తూ పాడిన గజల్ తోపాటు. మరో గజల్ 'పాపాయి ముద్దిస్తే ప్రేమించినట్టే..' అనే గజల్స్‌ని ఆలపించినంత సేపు ప్రేక్షకులు చప్పట్లు, ఈలలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. విదేశాలలో ఉన్న తమ బిడ్డని గుర్తు చేసుకుని 'అమ్మ పాడుకునే సి.నా.రే. పాట, ఇంకా పొట్టచేత పట్టుకుని' అనే గజల్ ప్రతి ఒక్కరినీ ఆకర్శించింది. మొత్తానికి కొలరాడోలోని తెలుగు వారికి గజల్ గానామృతాన్ని పంచింది.

ఈ వేడుకలో రామారావు కలగర చేసిన మిమిక్రీ సభికులను కడుపుబ్బ నవ్వించింది. సంఘం సాంస్కృతిక కార్యదర్శి భూపతి విహారి దోనిపర్తి మాట్లాడుతూ క్రిందటి సర్వజిత్ నామ సంవత్సరం వచ్చినప్పుడే భారతావనికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశాడు. డాక్టర్ గజల్ శ్రీనివాస్ గారికి దుశ్శాలువని కప్పి జ్ఞాపికని అందజేసిన సన్మాన కార్యక్రమంలో ప్రసాద్ ఓరుగంటి, మూర్తి గరిమెళ్ళ మరియు ఫణి కోలరాజు పాల్గొన్నారు. ఇంకా సంఘం కార్యదర్శి దర్గా ప్రకాష్ వరద, మోహన్ కోనేరు, శ్రీనివాస్

నల్లపాటి ప్రభృతులు పాల్గొన్నారు. అత్యంత ఘనంగా చేయబడ్డ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా ప్రత్యూష అప్పరసు, శ్రీనివాస్ వళ్ళెం వ్యవహరించారు.

---